804) మంగళ కౌశిక

ప॥ అబ్బురంపు శిశువు ఆకుమీది శిశువు । దొబ్బుడు రోల శిశువు త్వ్ళవ్వి త్వ్ళవ్వి త్వ్ళవ్వి॥

చ॥ పుట్టు శంఖు చక్రముల బుట్టిన యా శిశువు । పుట్టక తోల్లే మారుపుట్టువైన శిశువు ।
వొట్టుక పాలువెన్నలు నోలలాడు శిశువు । తొట్టెలలోన శిశువు త్వ్ళవ్వి త్వ్ళవ్వి త్వ్ళవ్వి॥

చ॥ నిండిన బండి తన్నిన చిన్ని శిశువు । అడవారి మదమెల్ల నణచిన శిశువు ।
కొండలంతేశసురుల గొట్టిన యా శిశువు । దుండగంపు శిశువు త్వ్ళవ్వి త్వ్ళవ్వి త్వ్ళవ్వి॥

చ॥ వేగైన వేంకటగిరి వెలసిన శిశువు । కౌగిటి యిందిర దొలగని శిశువు ।
ఆగి పాలజలధిలో నందమైనపెనుబాము । తూగుమంచము శిశువు త్వ్ళవ్వి త్వ్ళవ్వి త్వ్ళవ్వి॥